RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 67 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం,ఆగస్టు,29,2025 | పేజిలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 67 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday, August,29, 2025 | PAGES : 8 RS : 4 /- |



## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ ..
## కౌంటర్ ప్లాన్ సిద్ధం చేసుకున్న
# భారత్

**- భారత్‌పై అమెరికా విధించిన**
**50 శాతం సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి**

ఢిల్లీ,: రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు ప్రతీకారంగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించిన విషయం తెలిసిందే. భారత్‌పై విధించిన 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ అదనపు సుంకాలతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే జౌళి ఉత్పత్తులు, దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై తక్షణమే తీవ్ర ప్రభావం పడనుంది. అమెరికా మార్కెట్‌లో భారత ఉ త్పత్తుల ధరలు పెరిగే అవకాశం ఉండటంతో, ఎగుమతులు తగ్గనున్నాయి. ఈ టారిఫ్‌లతో తలెత్తే ఎగుమతుల విఘాతం నుంచి తప్పించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ వ్యూహాన్ని సిద్ధం చేసింది.










## అల్పపీడనంతో..
# అతలాకుతలం

**- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం**
**- రోడ్లు, కల్వర్లుకు గండ్లు.. రాకపోకలు అంతరాయం**
**- నీట మునిగిన దాదపు అన్ని పంటలు**

నిజామాబాద్,తెలంగాణ దిశ : అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావం తో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పా ంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామా రెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగా ణలోని పలు ప్రా ంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించా యి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడం తో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకల ను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయా యి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.



## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా
# వినాయకచవితి

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు**

హైదరాబాద్,ఆగస్టు 28,తెలంగాణ దిశ : వినాయక చవితి పర్వది నం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరా యం ఏర్పడింది. అయినా ప్రజలు ఉ త్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివా సంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భ ంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.



## మేడిగడ్డ పనికిరాకుండా
# పోయింది

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మంథని,తెలంగాణ దిశ :** మేడిగడ్డ పనికిరాకుండా పోయింది.. ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయువు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో సాంకేతిక కమిటీ సూచన ప్రకారం ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల అన్నారం బ్యారేజీలను ఒకే రకంగా కట్టారని ఈ మూడు బ్యారేజీల్లో నీటి నిల్వ, ఏత్తిపోతల క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. నీరు నిల్వ చేశాఖ మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రభావితమైన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ ఏరియల్ సర్వే నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు హెలికాప్టర్ లో బేగంపేట విమానా శ్రయం నుంచి ఎరియల్ సర్వే నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి, గోదావరి నదిని పరిశీలించారు. అనంతరం ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ల్యాండ్ అయ్యారు. అక్కడ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం, పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ మాట్లాడిన సీఎం.. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయువు అన్నారు.



## 9 హైకోర్టుల్లో..
## 14మంది జడ్జీల
# బదిలీ

న్యూఢిల్లీ : 9రాష్ట్ర హైకోర్టుల జడ్జీల స్థానాల్లో మార్పులు చేప ట్టాలని సుప్రీంకోర్టు కొలీజియం గురువారం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ బి.ఆర్.గవారు బాధ్యతలు చేపట్టిన తర్వాత హైకోర్టు జడ్జిల గణనీయమైన బదిలీలు మరియు సొంత రాష్ట్రాలకు పంపాలని కొలీజియం సిఫారసు చేయడం నాలుగు నెలల్లో ఇది రెండవసారి. కోల్‌కతా, గుజరాత్, అలహాబాద్, రాజస్థాన్, మద్రాస్, కేరళ, ఢిల్లీ, మధ్యప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ వంటి తొమ్మిది హైకోర్టుల్లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 14మంది జడ్జీల జ్యుడీషియల్ బదిలీలను కొలిజీయం ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

**- పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి**
**- విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు**
**- వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన**
**- తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారు లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉ న్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వ యం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకు ండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగు లపై ఉ న్న లోతట్టు– కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధిం చాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక,



## భారీ వర్షాలపై ప్రభుత్వం
# అప్రమత్తం



## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు
# కేసిఆర్ ఆదేశం

**సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన**

హైదరాబాద్,,తెలంగాణ దిశ : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్త వ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపో యి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.

# రియల్ హీరో బండి సంజయ్

**- నర్మాల గ్రామస్తుల ప్రాణాలను కాపాడారంటూ కొనియాడిన ప్రజలు**
**- వరదల్లో చిక్కుకున్నారని తెలిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రక్షణ శాఖ మంత్రితో మాట్లాడిన బండి సంజయ్**
**- బండి సంజయ్ విజప్తి మేరకు 4 ఆర్మీ హెలికాప్టర్లను పంపించిన రక్షణ శాఖ**
**- నర్మాల వరదల్లో చిక్కుకున్న 5గురు ప్రాణాలను కాపాడిన రెండు ఆర్మీ చాపర్లు**
**- మరో రెండు హెలికాప్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పంపిన అధికారులు**
**- ముంపు బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేసిన కేంద్ర మంత్రి**
**- నిరంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడుతూ పరిస్థితిని వాకబు చేసిన బండి సంజయ్**
**- వరదల్లో గలంతైన నాగం కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి**
**- వరద బాధితులను పరామర్శించి వస్తుండగా నర్మాలలో ఎదురుపడిన మాజీమంత్రి కేటీఆర్**





కరీంనగర్,తెలంగాణ దిశ : సిరిసిల్ల జిల్లా గంభీరావుపే ట మండలం నర్మా ల గ్రామంలో వర దల్లో చిక్కుకుపోయి న 5 గురు వ్యక్తు లను కాపాడేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిన్నటి నుండి చేసిన క్రుషి ఫలించింది. ఆర్మీ హెలికా ప్టర్లను ప్రత్యే కంగా రప్పించి బాధితుల ను ఎయిర్‌లిఫ్ట్ చేసి కాపా డారు. దీం తో ప్రాణభ యంతో వరద ల్లో చిక్కుకు ని బిక్కు బిక్కుమంటున్న బాధితులు క్షేమంగా బయటకురావడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరో వైపు ఆర్మీ హెలి కాప్టర్లు వస్తున్నాయనే సమాచా రం అందుకు న్న బండిసంజ య్ మధ్యా హ్నం నర్మాల కు చేరుకోవ డం,అప్పటి కేఆర్మీహెలి కాప్టర్లు బాధితులను బయ టకుతీసు కురావడం చకచకా జరిగిపో యాయి. ఈనేపథ్యంలో నర్మాలకు కేంద్ర మంత్రి చేరుకోగానే క్షేమంగా బయటప డ్డ బాధితులు బండి సంజ య్ వద్దకు వచ్చి తమ ప్రాణాలను కాపాడినందుకు ధ న్యవాదాలు తెలిపారు. మరోవైపు న ర్మాలగ్రామస్థుల తోపాటు అక్కడికి వ చ్చిన జనమంతా బండి సంజయ్ ను "రియల్ హీరో"అంటూ అభివర్ణించా రు. వారందరికీఅభివాదం చేస్తూ నర్మా ల శివారులో పొంగుతున్న పొర్లుతున్న వరద ప్రవాహాన్ని వీక్షించారు.

# మహీంద్రా యూనివర్సిటీని సీజ్ చేయాలి: ఏబీవీపీ

## - వీసీ అండ దండలతో

## మాదక ద్రవ్యాలతో సావాసం విద్యార్థులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** ప్రతిష్టాత్మకమైన మహీంద్రా యూనివర్సిటీలో వీసీ అండ దండలతో మాదక ద్రవ్యాలతో విద్యార్థులు సావాసం చేస్తున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ ఆరోపించారు. మహీంద్రా యూనివర్సిటీలో 47 గ్రాముల ఓజి కుష్ గంజాయి దొరకడం సిగ్గుచేటు అన్నారు. దీనిని నిరసిస్తూ గురువారం యూనివర్సిటీ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా పేరుకు పెద్ద పెద్ద యూనివర్సిటీలే తప్పితే వాటిలో విద్యార్థులపై ఎలాంటి నిఘా లేకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరును చూస్తే అర్థమవుతుందన్నారు. పెద్ద పెద్ద యూనివర్సిటీలు కేవలం ఫీజుల వసూళ్ల దందాకే పరిమితం అయ్యాయని ఆరోపించారు. క్యాంపస్ బయట నుంచి వచ్చి రాష్ట్ర ప్రభుత్వ యొక్క డ్రగ్ క్యాచింగ్ అథారిటీ ఈగల్ టీం గుర్తించే వరకు మహీంద్రా యూనివర్సిటీ యాజమాన్యానికి, సెక్యూరిటీ సిబ్బందికి సోయి లేకపోవడం ఆలోచించాల్సిన విషయమని అన్నారు. యూనివర్సిటీలో చదువుతున్న మణిపూర్ కు చెందిన సోహెల్ అనే విద్యార్థి ఇక్కడ డ్రగ్ పెడ్లర్ గా మారి ఢిల్లీ నుంచి గంజాయిని కొరియర్ రూపంలో దిగుమతి చేసుకుంటు ఇక్కడి విద్యార్థులకు విక్రయిస్తున్నాడ న్నారు. ఇది కేవలం విద్యార్థులకే పరిమితం అయిందా లేక యాజమాన్యాలు కూడా పాలుపంచుకుంటున్నాయా అని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే యూనివర్సిటీ విసి డాక్టర్ యాజుల మేడూరితో సహా టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీకి అందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కోరారు.యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని యూనివర్సిటీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్,భారత్, వివేక్, పార్దు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఘట్స్ పరిశీలన





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఘట్స్ ను అధికారులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం సందర్శించారు. నిమజ్జన ఘట్స్ వద్ద పనులు నత్త నడకన జరుగుతున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు కమిషనర్ సాబీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్, గణేష్ ఉత్సవ సమితితో కలిసి క్షేత్ర స్థాయిలో నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్య కుంట, బాచుపల్లిలోని పెద్ద చెరువు లను సందర్శించారు ఆయా ప్రాంతాలలో జరుగుతున్న ఏర్పాటును పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అలాగే నిమజ్జనం సాఫీగా సాగడానికి గణేష్ ఉత్సవ సమితి నుంచి సూచనలు సలహాలు తీసుకొన్నారు.బాచుపల్లి క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందని, వివిధ కాలనీల నుండి నిమజ్జన ఘాట్ చేరుకునే దారిలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా నిమజ్జన సమయంలో ట్రాఫిక్ ను మళ్లించాలని కోరారు.

అదేవిధంగా వన్ వే ఏర్పాటు చేయడంతో పాటుగా వివిధ చెరువుల వద్ద క్రేన్లు చెత్తను వెంట వెంటనే తీసి వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు కమిషనర్, సిఐ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిజాంపేట్ కార్పొరేషన్ కన్వీనర్ మందపాటి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, సుమన్ రావు, రవి యాదవ్, సచిన్, సంతోష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టిన మోటార్ సైకిల్... యువకుడు మృతి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి చెందాడు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ మన్యం జిల్లా కురుపాం గ్రామానికి చెందిన గొర్లి సాయికుమార్ ఏడు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం దూలపల్లి గ్రామానికి వచ్చాడు. ఆ గ్రామ సమీపంలోని విక్టర్ డైనమిక్స్ కంపెనీలో సిఎన్ సి ఆపరేటర్ గా పని చేస్తూ, అదే పరిశ్రమలో నివసించేవాడు. బుధవారం రాత్రి సుమారు 11 గంటలకు వినాయకుడి మంటపాలను చూసి వస్తానంటూ పరిశ్రమ నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్లాడు. రాత్రి సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో సాయికుమార్ అతని మిత్రుడైన దేవేందర్ సలాణకు ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలిసింది. రాత్రి గణేష్ విగ్రహాలను సందర్శించిన సాయికుమార్ గురువారం ఉదయం తిరిగి పరిశ్రమలోని తాను ఉంటున్న రూమ్ కు వెళ్లడానికి తిరుగు ప్రయాణం అయ్యాడు. బాలానగర్- సూరారం ప్రధాన రహదారిలోని ఆర్టీసీ జీడిమెట్ల డిపో వద్దకు రాగానే తాను నడిపిస్తున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. దీంతో సాయికుమార్ కు తల భాగంలో తీవ్రమైన గాయాలై రక్తస్రావం జరిగింది. అదే రహదారిలో ప్రయాణిస్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జీడిమెట్ల పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా సాయికుమార్ తలకు బలమైన గాయాలతో మరణించినట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణ అనంతరం సాయికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగ బాధ్యతల్లో క్రీడా స్ఫూర్తిని పాటిస్తే మెరుగైన సేవలు అందించవచ్చు





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :**ఉద్యోగ బాధ్యతల్లో క్రీడా స్ఫూర్తిని పాటిస్తే మెరుగైన సేవలు అందించ వచ్చునని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకునే మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతి పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ ఉద్యోగులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్ అఫ్ వార్, క్రికెట్, మ్యూజికల్ చైర్, క్యారమ్ బోర్డు తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, స్పోర్ట్స్ అధికారి జి.వి. గోపాల్ రావు, ఎఓ ఎల్. రామ్మోహన్ రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** గాజుల రామారంలో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, దిలీప్, రాహుల్, సాగర్, శివ రెడ్డి, తనూజ్, నితిన్, దుర్గ ప్రసాద్, జై రామ్ పాల్గొన్నారు.



# అమ్ముకోగా మిగిలిన విగ్రహాలను వదిలివేసిన వ్యాపారులు

## సేకరించి నిమజ్జనం చేసిన ఉత్సవ సమితి సభ్యులు








ఏఎస్ రావునగర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోడ్లకు ఇరువైపులా అమ్మకానికి పెట్టిన గణేష్ విగ్రహాలలో మిగిలిన విగ్రహాలను వ్యాపారులు ఎక్కడికక్కడే వదిలివేసి వెళ్లారు. దీంతో రోడ్ల పక్కన పుట్ పాట్లపై వదిలేసిన విగ్రహాలను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సేకరించి సామూహిక నిమర్జనం చేశారు. ట్రాక్టర్, కారులలో కాప్రా చెరువుకు తరలించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కన్వీనర్ నీరుగొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ చల్లా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్లకు ఇరువైపులా పుట్ పాత్ పై వదిలివేసిన విగ్రహాలను సేకరించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా గణేష్ విగ్రహాలు విక్రయించే వ్యాపారుల వివరాలను అధికారులు సేకరించాలని సూచించారు. పండుగ తర్వాత విగ్రహాలను రోడ్ల ఇరువైపులా వదిలి వెళ్ళడం సమంజసం కాదన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వివరాలను సేకరిస్తే కనీసం విగ్రహాలను వదలకుండా వెళ్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కనీసం భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సతీష్ రెడ్డి, తాడూరి గగన్ కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ, భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన

## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**కీసర, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :**రెవిన్యూ, భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. గురువారం కీసర తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మింకగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు చేశారు. దరఖాస్తులను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కీసర ఆర్ డిఓ, తహసీల్దార్లను ఆదేశించారు. కీసర డివిజన్ పరిధిలో పరిష్కారం కానీ దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు.

రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకుని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించా లని సూచించారు.

పరిపాలన పరమైన ఫైళ్ళ పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డి ఓ వెంకట ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అశ్విన్ కుమార్, ఆర్ ఐ విశ్వనాథ్, రెవెన్యూ తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ లో సీసీ రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** గాజుల రామారం పరిధిలోని దేవేందర్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ప్రధాన రహదారిని గురువారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంతరెడ్డి ప్రారంభించారు. ఈ రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్నందువల్ల పాదచారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారని గత నెల రోజుల క్రితం స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన హన్మంతరెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల ద్వారా రూ.34 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, మైనార్టీ విభాగం నియోజకవర్గ వర్కింగ్ చైర్మన్ అమీర్ అలీ, డివిజన్ అధ్యక్షులు ఎండి. లాయక్ , రియాజ్, అబ్దుల్ కలామ్, బాబుఖాన్, నూరోద్దీన్, మహమూద్, కాయమ్ అలీ, జలాల్, వాలి, యాదగిరి, అంజాద్, షఫీ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** విద్యుత్తు చార్జీల పెంపుకు నిరసనగా 2000 సంవత్సరంలో బషీర్ బాగ్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు గురువారం ప్రగతి నగర్ లోని సుందరయ్య భవనంలో సిపిఎం నాయకులు నివాళులు అర్పించారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట విపరీతంగా విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. దీంతో అందుకు నిరసనగా జరిగిన పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారికి బాచుపల్లి సిపిఎం కమిటీ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగభూషణ్, సంతోష్ రాథోడ్, ఎన్. బాలపీరు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి సహకరించాలి



కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) : కాలనీ అభివృద్ధికి సహకరించాలని 130 సుభాష్ నగర్ డివిజన్ లోని మోడీ బిల్డర్స్ (ఎస్ఆర్ నాయక్ నగర్) అసోసియేషన్ నూతన సభ్యులు గురువారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కోరారు. షాపూర్ నగర్ లో శ్రీశైలం గౌడ్ ను అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనుంజయ్, కార్యదర్శి చందు, కోశాధికారి జెసి రెడ్డి, ఉపాధ్యక్షులు శైలజ, కాలనీ సభ్యులు సౌరబ్ సింగ్, మోహన్ జా, కులకర్ణి, ఉదయన్, ఉషా కళ్యాణి, జి. రాజు, వెంకట్, గణేష్, రషీద తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అలాస్కా ఆశలు ముగిసినట్టే

అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో యుద్ధాలన్నీ ఆపేస్తా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ అమెరికన్లకు ఇచ్చిన హామీ ఇది. కానీ.. ఎన్నికల్లో గెలిచి 9 నెలలైంది. అధికారం చేపట్టి ఆరు నెలలు దాటింది. ఉక్రెయిన్?రష్యా యుద్ధం, ఇజ్రాయెల్?ఇరాన్, హమాస్ యుద్ధం కొనసాగింది. ఇటీవలే సీజ్‌ఫైర్ జరిగింది. ఇక ట్రంప్ అధికారంలోకి వచ్చాక భారత్, పాకిస్తాన్, థాయ్‌లాండ్?కంబోడియా యుద్ధాలు జరిగాయి. ముఖ్య విషయం ఏమిటంటే.. అమెరికా ఇరాన్‌పై దాడి చేసింది. ఈ క్రమంలో తనకు నోబెల్ శాంతి బహుమతి కావాలని మోజు పడుతున్న ట్రంప్.. ఎట్టకేలకు రష్యా?ఉక్రెయిన్ వార్ ఆపేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో జరిగిన ఒక ముఖ్యమైన సమావేశం శుక్రవారం జరిగింది. అయితే ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎటువంటి అధికారిక ఒప్పందం లేకుండానే ముగిసింది. రెండున్నర గంటలకు పైగా సాగిన ఈ చర్చలు, అనేక అంశాలపై దృష్టి సారించినప్పటికీ, శాంతి ఒప్పందం కుదరకపోవడం గమనార్హం. ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఒక అడుగుగా భావించబడినప్పటికీ, పలు సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు.సమావేశం అనంతరం ట్రంప్ తన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఫలప్రదమైనదిగా అభివర్ణించారు. అనేక అంశాలపై చర్చలు జరిగాయని, కొంత పురోగతి సాధించినప్పటికీ, కొన్ని కీలక సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని వెల్లడించారు. అధికారిక ఒప్పందం కుదరాలంటే, అన్ని విషయాలపై రాజీ సాధించి సంతకాలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ?క, యూరోపియన్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరుపుతానని, అలాగే పుతిన్‌తో మరోసారి సమావేశమవుతానని ట్రంప్ పేర్కొన్నారు.పుతిన్ ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు, ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తాను నిజాయతీగా ఉన్నానని వ్యక్తం చేశారు. ఈ భేటీ వివాదానికి ముగింపు పలకడానికి ఒక ప్రారంభ దశగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ, ట్రంప్‌తో తన సంబంధాన్ని వ్యాపార లాంటిదిగా పేర్కొన్న పుతిన్, ట్రంప్ అధికారంలో ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. అలాగే, రష్యా?అమెరికా సంబంధాలను మెరుగుపరచడంలో ట్రంప్ పాత్రను కొనియాడారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలాస్కాలో అత్యంత కీలక సమావేశం జరిగింది.యుక్రెయిన్ యుద్ధంలో శాంతిని తీసుకొచ్చేందుకు దీన్నొక ముఖ్య ఘట్టంగా పరిగణించారు.కానీ, ఎలాంటి ఒప్పందం, కాల్పుల విరమణ ప్రకటన లేకుండా ఈ సమావేశం ముగిసింది.ఈసారి మాస్కోకు రావాలని మాత్రమే ఆహ్వానం అందింది.మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. వాటిల్లో కొన్నింటికే సమాధానాలు లభించాయి.మూడు సంవత్సరాలకు మించిన కాలం నుంచి ఉక్రెయిన్ తో రణం సాగిస్తూ.. ప్రపంచం మీద తన పట్టును నిరూపించుకుంటున్నారు.ఉక్రెయిన్ తో యుద్ధాన్ని నిలిపివేయడానికి ఇటీవల అలస్కా లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ అయ్యారు. సాధారణంగా రెండు అగ్రరాజ్యాల అధిపతులు భేటీ అయితే ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తుంది. వీరిద్దరి భేటీని కూడా ప్రపంచ దేశాలు ఆసక్తిగానే చూసాయి.. అయితే గ్లోబల్ మీడియా వీరిద్దరి భేటీ మీద ఒక సంచలన కథనాన్ని ప్రసారం చేసింది.. ఎందుకంటే అలస్కాలో ట్రంప్ తో భేటీ అయింది పుతిన్ కాదని.. అతడి బాడీ డబుల్ అని సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. చెవుల వెంట్రుకలు ఉన్నాయని.. చర్మం ముడతలుగా కాకుండా కాంతివంతంగా కనిపిస్తోందని.. నిటారుగా నడవకుండా.. కాస్త వంగి వెళ్తున్నారని.. అసలు పుతిన్ ఇలా ఉండాలని గ్లోబల్ మీడియా తన కథనంలో పేర్కొంది. గ్లోబల్ మీడియా తన ప్రసారం చేసిన కథనానికి బలమైన ఆధారాలు కూడా చూపించింది.సినిమాల్లో హీరోలు డూప్ ల సహాయంతో కొన్ని సన్నివేశాలలో నటిస్తుంటారు. రాజకీయ నాయకులకు కూడా డూప్ లు ఉంటారని? పుతిన్ నిరూపించారు. వాస్తవానికి పుట్టిన కొంతకాలంగా పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన కాళ్లు సరిగా పనిచేయడం లేదని.. చేతులు కూడా సహకరించడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. క్రమక్రమంగా ఆయన ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని.. అధికారిక కార్యక్రమాలను, సమీక్షలను నిర్వహించలేక పోతున్నారని సమాచారం. కొన్ని సందర్భాలలో ఆయన శరీరం కూడా వణికి పోతున్నదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఉక్రెయిన్ లో పర్యటించారు. మారియా పోల్ నగరంలో కలియతిరి గారు. యుద్ధం మొదలైన సందర్భంగా మరియాపోల్ ఉక్రెయిన్ లో ఉండేది. తర్వాత దానిని రష్యా స్వాధీనం చేసుకుంది. ఇది ఈ రెండు దేశాలకు సరిహద్దులో ఉంటుంది. అయితే నాడు ఆ నగరంలో పర్యటించినప్పుడు పుతిన్ స్వయంగా కారు నడిపారు. రష్యా చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. అయితే దీనిని రష్యా మీడియా గొప్పగా పేర్కొనగా.. ఇతర గ్లోబల్ మీడియా రంధ్ర అన్వేషణ చేసింది. పార్కిన్ సన్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కారు ఎలా డ్రైవ్ చేస్తారని వాదించింది. కారు నడిపింది పుతిన్ కాదని.. అతని మాదిరిగా ఉన్న బాడీ డబుల్ అని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానించింది. ఇప్పుడు అదే అంశాన్ని గ్లోబల్ మీడియా ప్రస్తావిస్తోంది. పుతిన్ ఆరోగ్యం బాగోలేదని.. అందువల్లే ట్రంప్ తో భేటీకి బాడీ డబుల్ ను పంపించారని గ్లోబల్ మీడియా ఆరోపిస్తోంది. మరి దీనిపై రష్యా ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.యుక్రెయిన్ యుద్ధం విషయంలో ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించనప్పటికీ, రష్యా, అమెరికాల మధ్య సంబంధాలను ఈ సమావేశం మరింత దగ్గర చేసింది.ఇరు నేతలు కరచాలనం చేసుకున్న ఫోటోలు, నవ్వుతూ పలకరించుకోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.పుతిన్ కోసం అమెరికా సైనికులు రెడ్ కార్పెట్ పరుస్తున్న చిత్రాలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి.కాగా.. 2020 ఎన్నికల్లో తాను గెలిచి ఉంటే, యుక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమయ్యేది కాదని ట్రంప్ పదేపదే చెప్తున్న మాటలతో పుతిన్ కూడా ఏకీభవించారు.గొప్ప పురోగతి ఉందని ట్రంప్ చెబుతున్నప్పటికీ, అలాస్కా సమావేశం ఎలాంటి స్పష్టమైన ఫలితాలను ఇవ్వకుండానే ముగిసింది.వచ్చే సమావేశం రష్యాలో జరిగే అవకాశం ఉందని మాత్రం నేతలిద్దరూ సంకేతాలిచ్చారు."బహుశా, త్వరలోనే మిమ్మల్ని మళ్లీ కలుసుకుంటాను" అని ట్రంప్ అన్నారు. ఎలాంటి వాగ్దానం, రాజీ లేకుండా.. "వచ్చేసారి మాస్కోలో" అంటూ ఇంగ్లీష్‌లో జోక్ వేసేందుకు పుతిన్ చాలా సౌకర్యంగా ఫీలైనట్లు అనిపించింది.ట్రంప్ నవ్వుతూ.. "ఓ.. దట్స్ ఇంట్రెస్టింగ్, దానికి నేను విమర్శలు ఎదుర్కొంటాను. కానీ, యెస్, ఇది జరుగుతుందని నేను భావిస్తున్నా" అని చెప్పారు.

# గణేష్ మండపాలకు స్టిక్కర్లు



**ఏఎస్ రావునగర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ)** :భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం డివిజన్ పరిధిలోని టీఎస్‌ఐఐసి కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని మండపంలో తొలి స్టిక్కర్ ను అంటించారు. యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా స్టిక్కర్లు అంటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజన్ వ్యాప్తంగా కొలువు దీరిన గణనాథుల సంఖ్యను తెలుసుకునేందుకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం కో కన్వీనర్లు తాడూరి గగన్ కుమార్, కుమారస్వామి రజక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికకు మూడున్నర ఎకరాల స్థలం కేటాయించాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ)** : సర్వే నెంబర్ 186 లో ఉన్న స్మశాన వాటిక జనాభా పెరగడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో మూడున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి గురువారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్ల పరిధిలోని శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎన్ క్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ కాలనీల వాసులతో కలిసి వెళ్ళి స్మశాన వాటిక సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు హన్మంత్ రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకు స్పందించిన అడిషనల్ కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చినట్లు



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గణనాధునికి ఘనంగా పూజలు..

**కీసర, ఆగస్టు, 28, (తెలంగాణ దిశ)** :వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో బుధవారం విగ్నేశ్వరుడికి పంచామృత నవకలశాభిషేకాలతో పూజలు నిర్వహించారు. వివిధ పత్రి, పుష్పాలతో స్వామి వారికి విశేష పూజలతో పాటు గణనాథునికి ప్రీతికరమైన తుమ్మికూర, ఉండ్రాళ్ళు, పాయసం, పులిహోర, దద్దోజనం, బెల్లం పొంగలి, స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిర, ధర్మకర్త శ్రీహరి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు

### - శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే



**శేరిలింగంపల్లి, ఆగస్టు 28, (తెలంగాణ దిశ)** :గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన హేమంత్ బోర?డేహోరానున్న గణేష ఉత్సవాల నిమజ్జనానికి అవసరమైన ఆయా హోఏర్పాట్లను ముందస్తు ప్రణాళిక తో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర పరిధిలో పర్యటించి శానిటేషన్ పరిస్థితిని, రోడ్ల స్థితిగతులను, చెరువులను తనిఖీ చేసి ఆయా అధికారులకు హోపలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 07 వరకు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ఆయా అధికారులు సమన్వయంతో ముందస్తు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రావద్దన్నారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని శానిటేషన్ హోఅధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువులను పరిశీలించారు. సాకి



చెరువు వద్దగల బేబీ పాండ్ ను గణేష్ నిమజ్జనం కొరకు సిద్ధం చేయాలని తెలిపారు. గంగారం చెరువు చుట్టుపక్కల నివాసిత ప్రాంతాల్లో డెంగ్యూ కేసులను గుర్తించడం జరిగిందని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికను ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయలకు పంపాలని తెలిపారు. గంగారం చెరువులో ఉన్న వాటర్ హై సిల్టింగ్ ను యుద్ధప్రాతిపదికన తొలగించాలని, చెరువు నుండి తీసిన గుర్రపు డెక్క తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని, వారం లోగా పని పూర్తి కావాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు..

డార్క్ స్పాట్స్ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ర్యాలీ కొనసాగే రహదారులను బాగుండేలా చర్యలు చేపట్టాలని, రోడ్ల పై పాట్ హోల్స్ లేకుండా హోవెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గణేష్ నిమజ్జన హోప్రొసీషన్ రూట్లలో బిటి రోడ్లపై డిడిఎం లేయేర్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో, ప్రాంతాల్లో భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.హోఈ తనిఖీలో శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పునరావాస కాలనీలో సమస్యల తిష్ట

### పట్టింపు లేని కూటమి ప్రభుత్వం సమస్యల పరిష్కారం పట్టని నేతలు

ఏలూరు, : పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన గిరిజనలు రోడ్డున పడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు, గత సిఎం జగన్‌లు వారిని కనీసం పట్టించు కోలేదు. పునరావస సమస్యలు పరిష్కరించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం కూడా వారిగురించి ఆలోచించడం లేదు. దీంతో వారు నానాయాతన పడుతున్నారు. ఇప్పటికీ పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు లేవు. తాగునీటి ట్యాంక్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో కిలోమీటరు దూరం నుంచి తాగునీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల నిర్మాణం మధ్యలోనే వదిలేయడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఇల్లు నిర్మించి మూడేళ్లు కాకముందే స్లాబుల నుంచి వర్షపు నీరు లీకవుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల ఓ యువకుడు జ్వరంతో చనిపోయాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.రేషన్ కార్డు పాత గ్రామంలోనే ఉంది. 90 కిలోమీటర్లు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటో ఖర్చులు మనిషికి రూ.300 అవుతున్నాయి. ఆధార్, ఓటర్ కార్డులు మా పాత గ్రామంలోనే ఉన్నాయి. శ్రీరామగిరి నుంచి ఇక్కడికి అర్ధాంతరంగా తరలించారు రోడ్లు లేవు. వీధిలైట్లు– వెలగడం లేదు. గర్భిణిని ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు తక్కువ ఎత్తులో నిర్మించారు. డోర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు–చేసుకున్నాం. దొంగలభయం అధికంగా ఉంది. పునరావాస కాలనీకి ఆవాసం వచ్చినప్పటి నుంచి ఉపాధి లేదు. గతంలో సొంత గ్రామంలో కూలి పనికి వెళ్లే వాడిని. ఇప్పుడు ఈ గ్రామంలో ఆ అవకాశం లేక ఉపాధి కోసం భద్రాచలం వెళ్లాల్సి వస్తోంది.

అంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూలు లేవు. పిహెచ్‌సి లేదు. వర్షం వస్తే రోడ్లు సరిగా లేక ఎక్కడికీ వెళ్లే పరిస్థితి లేదు. పింఛను కోసం విఆర్.పురం మండలంలోని గొందూరుకు ఈ ప్రాంతంలోనే పింఛను ఇప్పించాలని కోరారు. మా ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదు. వాటర్ ట్యాంక్ కనెక్షన్ లేదు. కనీస సౌకర్యాలు లేకపోయినా తప్పనిసరై కాలనీలో బతుకీడుస్తున్నారు. నరసింగపేట కాలనీలో ఎవరిని పలకరించినా ఇవే దయనీయ పరిస్థితులు కనిపించాయి.

ఈ కాలనీలో విఆర్ పురం మండలం ముంపు ప్రాంతాలైన కొల్లూరు, గొందూరు, శ్రీరామగిరి, కొటారి గుమ్ములకు చెందిన 289 కుటుంబాలకు ప్రభుత్వం ఇక్కడ పునరావాసం కల్పించింది.

## అమ్ముకోగా మిగిలిన విగ్రహాలను వదిలివేసిన వ్యాపారులు

### - సేకరించి నిమజ్జనం చేసిన ఉత్సవ సమితి సభ్యులు

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ)** :గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోడ్లకు ఇరువైపులా అమ్మకానికి పెట్టిన గణేష్ విగ్రహాలలో మిగిలిన విగ్రహాలను వ్యాపారులు ఎక్కడికక్కడే వదిలివేసి వెళ్లారు. దీంతో రోడ్ల పక్కన ఫుట్ పాట్లపై వదిలేసిన విగ్రహాలను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సేకరించి సామూహిక నిమర్జనం చేశారు. ట్రాక్టర్, కారులలో కాప్రా చెరువుకు తరలించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కన్వీనర్ నీరుగొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ చల్లా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్లకు ఇరువైపులా ఫుట్ పాత్ పై వదిలివేసిన విగ్రహాలను సేకరించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా గణేష్ విగ్రహాలు విక్రయించే వ్యాపారుల వివరాలను అధికారులు సేకరించాలని సూచించారు. పండుగ తర్వాత విగ్రహాలను రోడ్ల ఇరువైపులా వదిలి వెళ్ళడం సమంజసం కాదన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వివరాలను సేకరిస్తే కనీసం విగ్రహాలను వదలకుండా వెళ్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కనీసం భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సతీష్ రెడ్డి, తాడూరి గగన్ కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాప్ తో సర్కారీ భూముల రక్షణ

హైదరాబాద్, : హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూముల రక్షణ కోసం రెవెన్యూ శాఖ సరికొత్త డిజిటల్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. బైజాక్యుటీ సొల్యూషన్స్ రూపొందిస్తున్న ఈ యాప్ ద్వారా ప్రభుత్వ భూముల వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి, జియోట్యాగ్ చేయనున్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ యాప్, భూముల నిర్వహణలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుంది.జిల్లాలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడటానికి రెవెన్యూ శాఖ ఒక సరికొత్త డిజిటల్ యాప్‌ను రూపొందిస్తోంది. బైజాక్యుటీ సొల్యూషన్స్ అనేప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తోంది.ఈ యాప్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ భూముల వివరాలను డిజిటల్‌గానమోదు చేసి పారదర్శకంగా వాటిని పర్యవేక్షించవచ్చని అధికారులు తెలిపారు. ఈ యాప్‌లో ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, ఇతర ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూములు, అలాగే కోర్టు కేసులలో ఉన్న భూముల వివరాలను కూడా నమోదు చేస్తున్నారు.ప్రభుత్వ భూముల చుట్టూ 'రెడ్ మార్క్' ఏర్పాటు చేసి, వాటిని జియోట్యాగ్ చేయనున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో, డిజిటల్ మ్యాప్‌లో భూముల కొలతల్లో ఏ మాత్రం తేడాఉండదు. ఈయాప్‌లోని జియోట్యాగ్ చేసిన చిత్రాలు, వివ రాలు భూ కబ్జా ప్రయత్నాలను గుర్తించడంలో సహాయపడతాయి. అవసరమైతే, ఈ చిత్రాలను కోర్టులో చట్టపరమైన సాక్ష్యాలుగా ఉపయోగించవచ్చు. భవిష్యత్తులో ఈ యాప్‌తో ఒకే క్లిక్‌తో మొత్తం జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. దీనివల్ల అధికారులకు, ప్రజలకు సమయం ఆదా అవుతుంది.ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ఒకటి, రెండు జిల్లాల్లో అమలు చేస్తున్నారు. అయితే హైదరాబాద్ జిల్లా యాప్‌లో మరిన్ని అదనపు ఫీచర్లను చేర్చనున్నారు. జిల్లాలోని 16 మండలా ల్లో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను సందర్శించి, కబ్జాకు గురయ్యాయా లేదా కోర్టు కేసులు ఉన్నాయా వంటి వివరాలను కూడా ప్రత్యేకంగా యాప్‌లోనమోదు చేస్తున్నారు. ఈ యాప్ రానున్న ఒకటి, రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఇది ప్రభుత్వ భూముల నిర్వహణలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకనుంది.


## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

### కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత

కాంగో: ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు–దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమొక్రటిక్ ఫోర్సెస్(ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు– సంస్థ ఏడీఎఫ్.ఈ సంస్థ ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లోకార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు– నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

# యువసేన గణనాథునికి విశేష పూజలు











**ఏఎస్ రావునగర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని టిఎస్ఐఐసి కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథునికి విశేష పూజలు నిర్వహించారు. యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాన్ని తలపించే రీతిలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేశారు. అతిపెద్ద గణనాథునికి పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు.

తొలి రోజు లక్కీ డీప్ ద్వారా ఇద్దరు చిన్నారులకు సైకిళ్లను అందజేశారు. ఆలయ మండపంలో అయోధ్యలోని బాలరాముడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరో వైపు శివుడి విగ్రహం ఏర్పాటు చేయడంతో ఆధ్యాత్మికత ఉట్టి పడుతుంది. గత 27 సంవత్సరాలుగా వైవిధ్య భరితమైన వాతావరణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా యువసేన యూత్ అసోసియేషన్ ఉత్సవాలను నిర్వహిస్తుంది.


ముఖ్యంగా చిన్నారులకు ఆటవిడుపు కనిపించేందుకు చిల్డ్రన్స్ ఆట పరికరాలు, ప్రతిరోజు లక్కీ ద్వారా ఒక సైకిల్ అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేదీప్యమానమైన విద్యుత్తు దీపాల మధ్య కొలువైన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి భక్తి శ్రద్ధతో పూజలు నిర్వహిస్తున్నారు.

# వాగు దాటలేక అవస్థలు



**పెద్దదోర్నాల,తెలంగాణ దిశ:** పెద్దదోర్నాల మండలంలోని గంటవాని పల్లి గ్రామం ఎప్పుడూ సమస్యలతోనే సతమతమవుతూ జీవనం సాగిస్తోంది. కురుస్తున్న అకాల వర్షాలు మరల గ్రామ ప్రజల దుస్థితిని వెలుగులోకి తెచ్చాయి. గ్రామం అంచున ప్రవహించే వాగు ఒక్కసారిగా ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామ ప్రజల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వర్షాకాలం రాగానే గంటవానిపల్లె ఒక ద్వీపంలా మారిపోతుంది. రోగులు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేక ప్రాణాలు కోల్పోయిన సంఘట నలు గ్రామస్తుల కళ్లముందే జరిగాయి. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు మార్కెట్లకు వెళ్లే మార్గం లేక చీకట్లో కూర్చోవాల్సి వస్తోంది. ప్రభుత్వాలు మారుతున్నా పరిష్కారం కాని సమస్య ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు వస్తున్నారు, ఓట్లు అడుగుతున్నారు. కానీ గ్రామంలోని సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గత వందేళ్లుగా సమస్యలు వేధిస్తున్నాయని గ్రా మపెద్దలు ఆవేదనతో చెబుతున్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ తక్షణ చికిత్స కోసం వంతెన లేక ఇతర గ్రామాలకు చేరుకోలేకపోతున్నారు. మా గ్రామంలో చనిపోవాల్సిందే గాని బయటకు వెళ్లి ఆసుపత్రి చేరుకోవడం అసాధ్యం అనే వాక్యాలు గ్రామ పరిస్థితిని బహిర్గతం చేస్తున్నాయి. వాగుపై వంతెన–రేపటి తరాల కోసం కల గంటవానిపల్లె ప్రజల ప్రధాన డిమాండ్ ఒక్కటే. వాగుపై ఒక వంతెన నిర్మించాలి. గ్రామం బయటకు వెళ్లే మార్గం శాశ్వతంగా సులభతరం కావాలి. కనీస అవసరాల కోసం ఇన్ని తిప్పలు పడకూడదని గ్రామస్తులు కోరుతున్నారు. మాకు వంతెన కడితేనే రేపటి తరాల భవిష్యత్తు కాపాడబడుతుంది. లేనిపక్షంలో మా పిల్లలు కూడా మాదిరిగానే జీవితాన్ని కొనసాగించాల్సి వస్తుంది అని గ్రామస్తులు చేతులెత్తి ప్రభుత్వానికి వేడుకుంటు న్నారు. ప్రభుత్వాన్ని కదిలించే పిలుపు గంటవానిపల్లె పరిస్థితి ఒక్కరోజు సమస్య కాదు. పాత తరాల నుంచి వస్తున్న సమస్యే. ఈ కష్టాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవడమే అసలు సమస్య. ఓట్లు వేసే సమయంలో మాత్రమే గుర్తొచ్చే ఈ గ్రామం కోసం ఇప్పటికయినా శాశ్వత పరిష్కారం చూపాలని, వాగుపై వంతెన నిర్మించి గ్రామానికి వెలుగులు నింపాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సేంద్రీయ వ్యవసాయం చేస్తే మరో 4 వేలు అదనం



**అదిలాబాద్,తెలంగాణ దిశ :** రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెట్టబడి సాయంగా వివిధ రకాల పథకాల ద్వారా డబ్బులను అందిస్తున్నాయి. అంతే కాకుండా.. పంట నష్టం జరిగితే పరిహారం.. ప్రకృతి వైపరీత్యా ల కారణంగా పంట నష్టపోతే.. బీమాను కల్పిస్తున్నారు. అయితే వ్యవసాయం పంటలకు చీడ పీడల నుంచి రక్షణకు ఎక్కువగా కెమిక ల్స్ ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా కాకుండా.. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టానికి పరిహారం, బీమా వంటి పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ.. రైతులు పంటలను తెగుళ్ల, చీడపీడల నుంచి రక్షించుకోవడానికి ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ రసాయనాల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వాలు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వీటితో పాటు.. తెలంగాణ రైతులకు రైతు భరోసా, రైతు బీమా? లాంటివి కూడా వర్తించనున్నాయి. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని తెలంగాణలో జిల్లాల వారీగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌లో రెండు నుంచి మూడు గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో కనీసం 125 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులకు సహాయం చేయడానికి, ఒక్కో క్లస్టర్ నుంచి ఇద్దరు రైతులను 'కృషి సఖీలు' లేదా 'క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్'గా ఎంపిక చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 5,000 వేతనం ఇవ్వనున్నారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనీలు ఉంటారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 9,250 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయి. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం జాతీయ బ్రాండ్ కల్పించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. జిల్లాల్లోని పరిశోధనా కేంద్రాలలో నమూనా క్షేత్రాలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. హన్మకొండ జిల్లాలో కూడా ఈ పథకం వేగవంతంగా అమలవుతోంది. జిల్లాలోని పలు గ్రామాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతులకు శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది.వ్యవసాయానికి అవసరమైన బయో ఎరువులు, జీవ రసాయనాలు అందుబాటులో ఉంచడానికి ప్రతి క్లస్టర్‌కు మూడు బయో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుంది. ఈ కేంద్రాలను రైతు సంఘాలు లేదా సహకార సంఘాలు నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 49 బయో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం వల్ల రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. ఆదిలాబాద్ జిల్లాలో 20 క్లస్టర్లను గుర్తించారు. ఈ క్లస్టర్లలో 2,500 ఎకరాల భూమిలో 2,500 మంది రైతులు సాగు పనులు చేపట్టనున్నారు.

# యువసేన యూత్ అసోసియేషన్ గణనాథుని వద్ద ఆధ్యాత్మిక "ఆటవిడుపు"

## ప్రతి రోజు ఓ చిన్నారికి లక్కీ డీప్ ద్వారా ఉచిత సైకిల్





**ఏఎస్ రావునగర్, ఆగస్టు 28, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రోజు లక్కి డిప్ ద్వారా ఒక్కో చిన్నారికి సైకిల్ ను ఉచితంగా అందిస్తున్నారు. దీంతో గణనాథుని మండపంలో చిన్నారుల కోలాహలంతో సందడి నెలకొంది.

దీనికి తోడు గణేష్ ని మండపం లోనే చిన్నారులు ఆడుకునేందుకు పరికరాలను ఏర్పాటు చేశారు. జారు బండలు, చిన్న, చిన్న సైకిళ్లను ఏర్పాటు చేయడంతో తల్లిదండ్రులతో వచ్చిన పిల్లలతో పాటు సమీపంలో చదువుతున్న అనేకమంది చిన్నారులు గణేష్ మండపాన్ని సందర్శించి సందడి చేస్తున్నారు. యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 27 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా లక్కీ డీప్ ల ద్వారా అనేక ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. దీంతో సాయంత్రం వేళలో గణనాథుని మండపం వందలాదిమంది భక్తులు, పిల్లలతో కులాహలంగా కనువిందు చేస్తుంది.





యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం అమ్మనబోల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

- (భువనగిరి, తెలంగాణ దిశ)

# మరో ఎమ్మెల్యే రాసలీలలు..?

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** అనేక ఇబ్బందులు ఎదుర్కొని.. అనేక కష్టాలను తట్టుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి సొంత పార్టీ ఎమ్మెల్యేలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ మధ్య సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వంటి వారి ఉదంతాలు మర్చిపోకముందే.. మరో ఎమ్మెల్యే పై వైసీపీ బాంబు పేల్చింది. ఇదీ ఎమ్మెల్యే గారి అసలు రూపం అంటూ సంచలన విషయాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆముదాలవలస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసిన కూన రవికుమార్ విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా రు.. అయితే ఇటీవల కాలంలో ఆ నియోజకవర్గంలో ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి తరచుగా బదిలీలు అవుతున్నా యి. అందులో మహిళలు అధికంగా ఉండడం విశేషం. అయితే దీని వెనుక అసలు కారణం ఇదీ అని ఫ్యాన్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఒక సంచలన విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. కూన రవికుమార్ అర్ధరాత్రి పూట మహిళలకు కాల్ చేస్తున్నారట. కాన్ఫరెన్స్ పెట్టిస్తున్నారట. ఈ వ్యవహారం మొత్తాన్ని టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న ఎమ్మెల్యే అనుచరుడు, కంప్యూటర్ ఆపరేటర్ దీనా పర్యవేక్షిస్తున్నారట.. రాత్రి అయితే చాలు ఎమ్మెల్యే కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు కాల్స్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారట. మాట తినకపోతే బదిలీ చేస్తా నంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారట..కూన రవికుమార్ కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది.. కేజీబీవీ ప్రిన్సిపల్ కు అర్ధరాత్రి పూట ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారట. పక్కలోకి వస్తావా.. బదిలీ చేయించాలా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రచారం చేస్తోంది. మరోవైపు టిడిపి సోషల్ మీడియా విభాగం కూడా అలర్ట్ అయిపోయింది. వైసిపి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతోంది. గతంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గోరంట్ల మాధవ్, ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు చేసిన వ్యవహారాలు మర్చిపోయారా.. మీ హయాంలో జరిగింది కాబట్టి.. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా జరుగుతుందని అనుకుంటున్నారా.. అంటూ కౌంటర్ ఇస్తోంది. మొత్తానికి అటు వైసిపి.. ఇటు టిడిపి సోషల్ మీడియా విభాగాల పోటాపోటీ యుద్ధం వల్ల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తయిపోయారు.

# సహకార సంఘం లో రైతులకు అందుబాటులో యూరియా

## -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని,తెలంగాణ దిశ :** మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు.

ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుం డా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ,

ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని,రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.




# ఎరువు కరువు

ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం 'డబుల్ ఇంజిన్' సర్కార్ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామం. ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను దిగ్గోసి, తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుంది. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించింది. గతేడాది అమ్మకాలపై పది శాతం కేటాయింపులు కత్తిరించింది. మన రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రంలో, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ అని పరవశించిపోతున్న టిడిపి కూటమి కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా తలాడించింది. ఎ.పి.కి చెందిన కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగలేదు. అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాననే జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ నోరు మెదపలేదు. వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు చోద్యంచూస్తూ తమది 'మంచి ప్రభుత్వం' అనడం సుతరాం నప్పదు.

ఏటికేడు ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్న విషయం తెలియనిది కాదు. ఆ మేరకు కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయ శాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి.

ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా,డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం డిబిటి లెక్కలతో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. పిఎసిఎస్‌లు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చేరిన ఎరువులు స్థానిక అధికార కూటమి నేతల అదుపులోకి వెళుతున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరి యా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి అవసరమైన ఎరువులను సాధించడమే సమస్యకు పరిష్కారం. శాస్త్రీయంగా రుజువుకాని, రైతులు ఇష్టపడని నానో ఎరువులను తిరస్కరించాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. సన్నద్ధతే ఎరువుల వెతల నుంచి అన్నదాతలకు ఉపశమనం.

## మార్వాడీల నోట్లు కావాలా? తెలంగాణ ప్రజల ఓట్లు కావాలా?

### - మార్వాడీలు తెలంగాణలో చిరు వ్యాపారుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారన్న హరగోపాల్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో మార్వాడీ కమ్యూనిటీ వ్యాపార విస్తరణ స్థానిక చిరు వ్యాపారుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోందని, వారి ఆధిపత్యం తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా ఉందని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారి భారీ పెట్టుబడుల ముందు స్థానిక చిన్న వ్యాపారులు నిలబడలేకపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిన్న నిర్వహించిన 'మార్వాడీ సమస్య – పరిష్కారాలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో 'మా వ్యాపారాలు మాకే' అనే నినాదం రాలేదని, ఆలస్యంగానైనా ఇప్పుడు ఈ అంశంపై చర్చ జరగడం అవసరమని అభిప్రాయపడ్డారు. స్థానిక వ్యాపారులు, చేతివృత్తుల వారికి భరోసా ఇచ్చేలారాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. 'మార్వాడీల నోట్లు కావాలా, తెలంగాణ ప్రజల ఓట్లు కావాలా?అనేది రాజకీయ నాయకులు తేల్చుకోవాలని ఆయన అన్నా రు. ఈ సదస్సులో పాల్గొనఆర్యవైశ్య, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు కూడా మార్వాడీల వ్యాపార విధానాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మార్వాడీలు గ్రామాల్లోకి సైతం చొచ్చుకొచ్చి తమ ఉపాధిని దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ఆహార ఉత్పత్తుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ ఆరోపించారు. మార్వాడీల వల్ల రాష్ట్ర జీడీపీ పెరిగిందన్న బండి సంజయ్ వ్యాఖ్యలను ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి సముద్రాల శ్రీకాంత్ తప్పుబట్టారు. జీఎస్టీ ఎగవేసే వాళ్లతో జీడీపీఎలా పెరుగుతుందని ఆయన ప్రశ్నించారు. సదస్సు ముగింపులో పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే ప్రతి సంస్థలో8శాతం ఉద్యోగాలు స్థానికులకే కేటాయించేలా నిబంధన తీసుకురావాలని కోరారు.గుజరాత్‌రాజస్థాన్ వ్యాపారుల వద్ద వస్తువులు కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

### అప్పుడు ఆనకట్టలు కట్టలేదు..

## ఇప్పుడు నీళ్లు ఆపడం లేదు

### పార్వతి బ్యారేజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని,తెలంగాణ దిశ:** 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నదిపైఆనకట్టలు కట్టాలనే ఆలోచన చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగ పడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నా రు. ఆనాడు ప్రకృతికి విరుద్ధంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ పార్వతీ బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు.

## బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దళిత కాలనీవాసులు



**రామడుగు,తెలంగాణ దిశ :** రామడుగు మండలం గంగసాయిపల్లి గ్రామంలో దళిత కాలనీలో బండి సంజయ్ కుమార్‌కు నీటి సమస్య ఉందని తెలిపిన వెంటనే స్పందించి బోరు వేయించినందుకు కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు రంగసాయిపల్లి ఎస్సీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. తక్కువ లోతులో నీరు రావడంతో మోటార్ బిగించిన తర్వాత నీరు బయటకు రావడాని చూసి ఎస్సీ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అనం తరం ఆనందోత్సవంతో స్వీట్లు పంపిణీ చేశారు. ఇందుకు సహకరి ంచిన రామడుగు మండల బిజెపి మండల అధ్యక్షుడు ఒంటెల కర్ణాకర్ రెడ్డి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శక్తి కేంద్రం ఇన్చార్జి కట్ట రవీందర్ గార్లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి రంగసాయి పల్లె గ్రామ బూత్ అధ్యక్షుడు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ కార్యక ర్తలు బాసరవేణి శేఖర్ నీలం రవి కోటగిరి ప్రశాంత్ చారి ఓరిగంటి మహేష్ చిలుముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు ఆగస్టు 30కి పెంపు




**మంథని,తెలంగాణ దిశ:** 2025-26 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బి.ఎ., బీ.కాం., మరియు బీఎస్సీ కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై గడువు ఆగస్టు 30 వరకు పెంచినట్లు అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త కార్నాటి కృష్ణ మరియు మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా లు తెలియజేశారు. రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ మొదలైన రెండేళ్ల కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఓపెన్ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. సమత ఫ్రీ షిప్ కార్యక్రమం ద్వారా ఆదివాసీలు,ఆదిమ తెగలు, శారీరక వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత విద్యను అందజేస్తుందని అన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా యూనివర్సిటీ వెబ్ సైట్‌లో చేసుకోవచ్చు. అలాగే రెండవ మరియు మూడవ సంవత్సర విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును చెల్లించాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని అభ్యాసకుల సహాయ కేంద్రాన్ని లేదా మొబైల్ నెంబర్ 738292 9649 లో సంప్రదించగలరని వారు తెలిపారు.

## పిల్లల్ని కననున్న రోబోట్స్..!

బీజింగ్, : సాంకేతిక విప్లవం మనిషిని సోమరిని చేస్తోంది. అవసరమైన ఆవిష్కరణలతోపాటు అవసరం లేని ఆవిష్కరణలూ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి మనిషిని లేజీగా చేస్తున్నాయి. కనీస పనులు కూడా చేసుకోకపోవడంతో చాలా మంది శారీరక వ్యాయామం లేక రోగాల బారిన పడుతున్నారు. ఒకవైపు ఒంటికి శ్రమ ఉండాలని ఉదయం, సాయంత్రం మైదానాల్లో కసరత్తు చేస్తున్నారు. జిమ్ముల్లో కొవ్వు కరగదీసుకుంటున్నారు. మరోవైపు ఇంటి పనులకు యంత్రాలను సమకూర్చుకుంటున్నారు. అమ్మతనం అనేది స్త్రీకి గొప్ప వరం. ప్రతీ మహిళ మాతృత?వం కోసం ఎదురు చూస్తుంది. కానీ పెరుగుతున్న టెక్నాలజీ, గ్లామర్ మోజు ఇప్పుడు అమ్మతనాన్ని అంగడి వస్తువును చేసింది. ఇప్పటికే అద్దె గర్భాల్లో పిల్లలను పెంచుతున్నారు. ఇక ఇప్పుడు చైనా దీనికి సాంకేతికతను జోడించింది. మరో అద్భుతమైన ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. కృత్రిమ గర్భంతో పిల్లలను జన్మనిచ్చే రోబోను అభివృద్ధి చేస్తూ, సంప్రదాయ గర్భధారణ పద్ధతులకు ప్రత్యామ్నాయాన్ని అందించే దిశగా అడుగులు వేస్తోంది. సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డా. జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ పరిశోధన కొనసాగుతోంది. 2026 నాటికి ఈ రోబో ప్రోటోటైప్ సిద్ధం కానుంది. దీని ధర సుమారు రూ.12.96 లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ రోబో కీలక భాగం కృత్రిమ గర్భం, ఇది సహజ గర్భధారణ ప్రక్రియను అనుకరిస్తుంది. ఈ రోబోలో అమ్నియోటిక్ ఫ్లూయిడ్‌ను పోలిన కృత్రిమ ద్రవంతో నిండిన గర్భాశయం ఉంటుంది. శిశువు అభివృద్ధికి అవసరమైన పోషకాలను ఒక ట్యూబ్ ద్వారా సరఫరా చేస్తారు. ఈ సాంకేతికత సంప్రదాయ ఇన్‌క్యుబేటర్లకు భిన్నంగా, గర్భం దాల్చినప్పటి నుంచి శిశు జననం వరకు పూర్తి ప్రక్రియను నిర్వహిస్తుంది. ఈ సాంకేతికత జంతు పరీక్షలలో విజయవంతమైన ఫలితాలను చూపించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు దీనిని హ్యూమనాయిడ్ రోబోలో అనుసంధానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇనుములో హృదయము మొలిచెనే అని ఓ సినీకవి రాసినట్లుగా.. ఇనుములో ఇప్పుడు శిశువు ప్రాణం పోసుకోబోతోంది. ఈ రోబో ఆవిష్కరణ వైద్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలదు. సంతానలేమి సమస్యలతో బాధపడే జంటలకు ఇది కొత్త ఆశాకిరణంగా మారవచ్చు. సంప్రదాయ గర్భధారణ భారాన్ని తప్పించుకోవాలనుకునే యువతకు ఈ సాంకేతికత ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడవచ్చు. అయితే, ఈ సాంకేతికత సామాజిక నిర్మాణాలపై, ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ, తల్లి–శిశు బంధంపై ఎలాంటి ప్రభావం



చూపుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.కృత్రిమ గర్భంలో శిశువు పెరగడం మానవ సంబంధాలపై ఎలాంటి మానసిక ప్రభావం చూపుతుంది? ఈ పద్ధతిలో జన్మించిన శిశువుల హక్కులు, వారి గుర్తింపు ఎలా ఉంటుంది? ఈ సాంకేతికత దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎలాంటి చట్టపరమైన చర్యలు అవసరం? ఈ ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ అధికారులతో కైవా టెక్నాలజీ సంప్రదింపులు జరుపుతోంది. సమాజం ఈ సాంకేతికతను ఎలా స్వీకరిస్తుందనేది ఇంకా చర్చనీయాంశంగా మిగిలిపోయింది. ఇక ఈ రోబో రూ.12.96 లక్షల ధరతో అందుబాటులో ఉంటుందా అనే సందేహం కలుగుతోంది. అయినప్పటికీ, సంతానలేమి చికిత్సల కు ప్రస్తుతం ఖర్చవుతున్న మొత్తాలతో పోలిస్తే, ఈ ధర సమంజసంగా కనిపిస్తోంది. ఈ సాంకేతికత వాణిజ్యపరంగా విజయవంతమైతే, భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉంది.కృత్రిమ గర్భంతో రోబో శిశు జననం అనేది సైన్స్ ఫిక్షన్ నుంచి వాస్తవంగా మారుతున్న ఒక అద్భుతమైన ఆలోచన. ఈ సాంకేతికత సంతానలేమి సమస్యలను పరిష్కరించడంలో,గర్భధారణ సవాళ్లను తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషించగలదు. అయితే,దీని నీతి, సామాజిక, చట్టపరమైన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

## విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### అదనపు కలెక్టర్ రాధిక గుప్తా




**మేడ్చల్,తెలంగాణ దిశ :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచించారు. కీసర మండలం అంకిరెడ్డి పల్లిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ పరిశీలించిన ఆమె, వంట పదార్థా లపై పురుగులు,దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆ హారంకలుషితం కాకుండా మూతలు తప్పనిసరిగా ఉంచాలని అధికా రులనుఆదేశించారు. విద్యార్థులుఅనారోగ్యానికి గురికాకుండా పారిశు ద్ధ్యంపైపూర్తి శ్రద్ధ పెట్టాలని సూచించారు. తరగతి గదులను సందర్శి ంచిన ఆమె,విద్యార్థులతో మాట్లాడి వారి ఆశయాలు, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే ప్రేరణాత్మక సూచనలు చేశారు. అలాగే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్ మెనూ ప్రకారం అందుతున్నాయా అని ఆరా తీశారు. స్టోర్‌లోని వంట సామాగ్రి ఎక్స్‌పైరీ డేట్ ఎప్పటికప్పుడు పరిశీలించాల ని అధికారులకు సూచించారు.

## పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ముంచనున్న

# ట్రంప్ సుంకాలు



ట్రంప్ సుంకాల బాదుడు గురించి మీడియా అదేదో మామూలుగా జరిగే వ్యవహారమే అన్నట్టు యథాలాపంగా చర్చిస్తోంది. ఆ సుంకాల విధింపు ఏ ప్రత్యేక నేపథ్యంలో జరుగుతోందో దానిని పట్టించుకోవడం లేదు. ఇప్పుడు తాను పెంచిన సుంకాల ద్వారా సమకూరే అదనపు ఆదాయాన్ని ఉపయోగించి అమెరికా అదనపు సరుకులను గాని సేవలను గాని కొనుగోలు చేయబోవడం లేదు. దాని గురించి దిగువ వివరిస్తాను. ట్రంప్ పెంచిన సుంకాల ప్రభావం వలన ఇంతవరకూ అమెరికాకు తమ దేశాల సరుకులను ఎగుమతి చేస్తున్న దేశాలు ఇకపైన అదే మోతాదులో ఎగుమతి చేయలేవు. ఆ యా దేశాలు ఎంత మేరకు ఎగుమతి మార్కెట్లను కోల్పోయాయో ఆ మేరకు తమ తమ దేశాల్లో అంతర్గత మార్కెట్లను ఇప్పుడు విస్తరించేలా చర్యలు తీసుకోలేవు. అలా చేయాలంటే ఆ దేశాల ప్రభుత్వాలు అదనపు వ్యయాన్ని చేయాలి. అందుకోసం తమ బడ్జెట్ లో ద్రవ్యలోటునైనా పెంచాలి లేదా తమ దేశాలలోని ధనవంతుల మీద అదనపు పన్నులనైనా వేయాలి. ఈ రెండింటిలో ఏది చేసినా అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి ఆమోదయోగ్యం కాదు. ఇప్పుడు ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలను ధిక్కరించగల స్థితిలో ఈ దేశాలు లేవు. అమెరికా చేపట్టిన 'రక్షణాత్మక' చర్యల ఫలితంగా మొత్తంగా ప్రపంచ స్థూల డిమాండ్ కుదించుకుపోతుంది. దాని వలన ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరమౌతుంది. ట్రంప్ సుంకాలు అమెరికాలో దేశీయ ఉత్పత్తుల మోతాదును కొంతవరకూ పెంచవచ్చు. దాని ఫలితంగా కొంత ఉపాధి కల్పన అక్కడ జరగవచ్చు. కాని అమెరికాతో సహా మొత్తం ప్రపంచ దేశాలన్నింటినీ కలిపి చూసినప్పుడు స్థూల ప్రపంచ డిమాండ్ ముడుచుకుపోతుంది కనుక ప్రపంచ ఆర్థిక సంక్షోభం మరింత ముదిరిపోతుంది. ఈ ప్రపంచ స్థూల డిమాండ్ ఏ విధంగా ట్రంప్ సుంకాల పర్యవసానంగా పడిపోతుందో ఇప్పుడు చూద్దాం.

ఏదైనా ఒక దేశం తాను దిగుమతి చేసుకునే సరుకుల మీద సుంకాలను పెంచినప్పుడు అలా దిగుమతయ్యే సరుకుల రేట్లు ఆ దేశంలో పెరుగుతాయి. అదే మోతాదులో ఆ దేశంలోని వేతనాలు మాత్రం పెరగవు. అందుచేత దిగుమతి చేసుకునే బదులు తమ దేశంలోనే ఆ సరుకులను ఉత్పత్తి చేయడానికి కొంత ప్రయత్నం జరుగుతుంది. దిగుమతి సుంకాలను పెంచినంత మాత్రాన అన్ని దిగుమతులూ నిలిచిపోవు, కొన్ని సరుకుల దిగుమతులు మాత్రం నిలిచిపోతాయి. సుంకాలు పెంచిన అనంతరం కూడా దిగుమతయ్యే సరుకుల మీద వసూలు చేసే అదనపు సుంకాల వలన ఆ సరుకుల రేట్లు పెరుగుతాయి. వాటిని కొనుగోలు చేసేవారిలో అత్యధికులు శ్రామిక ప్రజలే. అంటే దిగుమతులమీద అదనపు సుంకాలను విధించినందు వలన ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. అదే సమయంలో శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి ఆమేరకు పడిపోతుంది. ప్రభుత్వానికి అదనపు సుంకాల ద్వారా సమకూరే ఆదాయాన్ని గనుక ఆ ప్రభుత్వం తిరిగి ఖర్చు చేసేస్తే, అప్పుడు ప్రభుత్వ ఖర్చు, శ్రామిక ప్రజానీకపు ఖర్చు కలిపి లెక్కించినప్పుడు తేడా రాదు. సుంకాల పెంపుకు ముందు ఉన్నట్టే ఇప్పుడూ ఉంటుంది. ప్రభుత్వం కనుక అలా ఖర్చు చేయకపోతే, అప్పుడు శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిన మేరకు ఆ దేశపు స్థూల డిమాండ్ తగ్గుతుంది. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ అదనపు సుంకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ఖర్చు చేయబోవడం లేదు. అందుచేత అమెరికాలో స్థూల డిమాండ్ తగ్గుతుంది.

ప్రస్తుతం ట్రంప్ అమెరికన్ బడా సంపన్నులకు భారీగా పన్ను రాయితీలను ప్రకటిస్తున్నాడు. ఇప్పుడు అదనపు సుంకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆ రాయితీల నిమిత్తం ఖర్చు చేయబోతున్నాడు. అంటే ఈ ఆదాయం బడ్జెట్ ద్రవ్యలోటును తగ్గించడానికి వాడతారే తప్ప ప్రభుత్వ ఖర్చును పెంచడానికి మాత్రం కాదు. అంటే అమెరికా దిగుమతి సుంకాలను పెంచి ఆర్జించే ప్రతీ డాలరూ ఆ మేరకు అమెరికాలో స్థూల డిమాండ్‌ను తగ్గించి వేస్తుంది. అమెరికాలో తగ్గే డిమాండ్‌ను భర్తీ చేయడానికి ప్రపంచంలో మరే దేశంలోనైనా ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతారా అంటే అదీ సాధ్యం కాదు. అందుచేత మొత్తంగా ప్రపంచాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నప్పుడు స్థూల డిమాండ్ స్థాయి దిగజారిపోతుంది. దాని ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక మాంద్యం మరింత తీవ్రంగా మారుతుంది.

అమెరికాలో దేశీయంగా ఉత్పత్తులు కొంతమేరకు పెరగవచ్చు. దిగుమతులు తగ్గుతాయి కనుక అందులో కొంతమేరకైనా భర్తీ చేసుకోడానికి ఆ విధంగా దేశీయ ఉత్పత్తి పెరగవచ్చు. కాని అది అక్కడ తగ్గిపోయే దిగుమతుల కన్నా ఎక్కువగా ఏమీ పెరిగిపోదు. అమెరికాలో మాంద్యం కొంత తగ్గుముఖం పట్టొచ్చు కాని ప్రపంచం మొత్తంగా చూసుకున్నప్పుడు ఆర్థిక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టక తప్పదు.

ఇప్పుడు అమెరికా అనుసరిస్తున్న విధానం వలన అమెరికాలో కొంత ఉపాధి కల్పన జరగొచ్చు కాని ఇతర దేశాల్లో నిరుద్యోగం పెరుగుతుంది. అంటే అమెరికా తన నిరుద్యోగాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోందన్నమాట. నిజానికి ఇది కేవలం అంతవరకే పరిమితం కాదు కూడా. ఉదాహరణకు అమెరికా సుంకాలను పెంచిన ఫలితంగా, దిగుమతులు తగ్గి, వాటిని భర్తీ చేయడానికి తన దేశంలోనే వాటిని ఉత్పత్తి చేయడానికి పూనుకుందనుకుందాం. అప్పుడు అమెరికాలో పెరిగే ఉత్పత్తి 100 పాయింట్లు ఉంటే, తక్కిన ప్రపంచంలో తగ్గిపోయే ఉత్పత్తి 100కే పరిమితం కాదు. అది 120 లేదా 150 పాయింట్ల దాకా ఉంటుంది. అందుచేత వాస్తవానికి అమెరికాలో ఉత్పత్తి కార్యకలాపాలు పెరిగిన మేరకు మించి ప్రపంచం మొత్తం మీద తగ్గుదల ఉంటుంది.

అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా మరికొన్ని దేశాలు తమ సుంకాలను కూడా పెంచవచ్చు. కాని అలా పెంచినంత మాత్రాన ప్రపంచ స్థూల డిమాండ్ తగ్గుదల నిలిచిపోదు. ఈ దేశాలన్నీ దాదాపుగా నయా ఉదారవాద చట్రానికి లోబడే వ్యవహరిస్తున్నాయి. అవి తాము పెంచిన సుంకాల వలన వచ్చిన అదనపు ఆదాయాలను ద్రవ్య లోటును తగ్గించుకోడానికి మళ్ళిస్తాయి. లేకపోతే, తమ దేశాల్లోని సంపన్నులకు మరింత రాయితీలను కల్పిండానికి ఖర్చు చేస్తాయి. అంతే తప్ప దేశీయ డిమాండ్ ను పెంచేలా ఖర్చు చేయవు. ఆ దేశాలలో అటు దేశీయ కార్మికుల కొనుగోలుశక్తీ పడిపోతుంది (ఎగుమతులు తగ్గిపోయి ఉపాధి తగ్గినందువలన). ఇటు దేశీయ వ్యయమూ పెరదు. దాని ఫలితంగా ప్రపంచ స్థూల డిమాండ్ మరింత పడిపోతుంది. ప్రతీకార సుంకాల విధింపు ద్వారా ఆ యా దేశాలు తమ అమెరికా ఎగుమతులను తగ్గించుకుని ఆ మేరకు ఉత్పత్తిని దేశీయ మార్కెట్ లోకి మళ్ళించగలుగుతాయేమో కాని ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ మొత్తం మీద చూసినప్పుడు మాత్రం డిమాండ్ తగ్గిపోయి నయా ఉదారవాద ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరం కాక మానదు. ప్రస్తుతం మీడియాలో జరుగుతున్న చర్చ అంతా డిమాండ్‌ను అమెరికా నుండి దేశీయంగా మళ్ళించడం అన్న అంశం మీదనే సాగుతోంది తప్ప ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ మొత్తంగా ఏం కానున్నది అన్న దాని మీద లేదు. అదనపు సుంకాల ద్వారా ప్రభుత్వానికి ఒనగూడే అదనపు ఆదాయాన్ని ఆ ప్రభుత్వం ప్రజల మధ్య ఖర్చు చేసినప్పుడు మాత్రమే దేశీయ డిమాండ్ ఆ మేరకు పెరుగుతుంది తప్ప అలా ఖర్చు చేయకుండా ద్రవ్య లోటును భర్తీ చేయడానికో లేక సంపన్నులకు మరిన్ని రాయితీలను కల్పించడానికో ఖర్చు చేస్తే అప్పుడు మొత్తంగా ప్రపంచ డిమాండ్ ముడుచుకుపోతుంది.

ఇప్పుడు పెట్టుబడిదారీ ప్రపంచానికి నాయకుడిగా అమెరికా ఉంది. అందుచేత ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించే మార్గాలను అన్వేషించి ఆ దారిన ముందు అమెరికా నడుస్తుందని, తన వెంట తక్కిన సంపన్న పెట్టుబడిదారీ దేశాలను తీసుకుపోతుందని ఉదారవాద బూర్జువా ఆర్థిక పండితులు భావిస్తున్నారు. 1930 దశకంలో నెలకొన్న సంక్షోభ సమయంలో జె.ఎం.కీన్స్ సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి అటువంటి ఉమ్మడి ప్రయత్నాన్నే ఆశించాడు. కాని ఇప్పుడు తక్కిన పెట్టుబడిదారీ ప్రపంచాన్ని పట్టించుకోకుండా అమెరికా మాత్రం తన వరకూ తాను ఈ సంక్షోభం నుండి ఏ విధంగానైనా బైట పడాలని ప్రయత్నిస్తోంది. అందుకోసం తక్కిన పెట్టుబడిదారీ ప్రపంచం మీద వత్తిడి పెంచుతోంది. ఈ వత్తిడి ముఖ్యంగా మూడవ ప్రపంచం లోని పెట్టుబడిదారీ దేశాల మీద ఎక్కువగా పెంచుతోంది. "మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్" అని ట్రంప్ ఇచ్చిన నినాదం పెట్టుబడిదారీ ప్రపంచం సంక్షోభం నుండి బైట పడేందుకు దారి చూపదు సరికదా, అది అమెరికా వరకూ సంక్షోభం నుండి బైటపడి, తక్కిన దేశాలు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలు మరింత సంక్షోభంలోకి కూరుకుపోవడానికి దారి తీస్తుంది. ట్రంప్ దుర్మార్గుడు అయినందువల్లో లేదా అతడు మూరు?డు అయినందువల్లో ఈ విధంగా వ్యవహరిస్తున్నాడు అని అనుకోకూడదు. అతడు పెట్టుబడిదారీ సహజ న్యాయానికి అనుగుణంగానే వ్యవహరిస్తున్నాడు.

ఉదారవాద బూర్జువా ఆర్థిక పండితులు ఏదో ఆశాజనకమైన స్థితిని ఊహించుకుంటున్నారు కాని వారికి ఈ వాస్తవం పట్టినట్టు లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక ప్రణాళికాబద్ధ విధానానికి లోబడి నడుచుకునేది కాదు. ఇప్పుడు ఎదుర్కొంటున్న సంక్షోభానికి ఏదైనా ఒక "హేతుబద్ధ" పరిష్కారం ఉందనుకున్నా ఆ పరిష్కారానికి అది కట్టుబడదు. అందుచేత అమెరికా ఈ సంక్షోభ సమయంలో తన దారేదో తాను చూసుకుంటోంది.

అందుకోసమే అమెరికా వివిధ దేశాలతో జరుపుతున్న వాణిజ్య సుంకాల చర్చల్లో, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలతో జరుపుతున్న చర్చల్లో పలు డిమాండ్లను ముందుకు తెస్తోంది. తాను అధిక సుంకాలు విధిస్తానని ప్రకటించిన ఏ దేశమైనా అమెరికన్ సరుకులను 'జీరో' సుంకంతో దిగుమతి చేసుకోడానికి ఒప్పుకుంటే ఆ దేశం మీద సుంకాలను తగ్గిస్తానని బేరమాడు తోంది. ఈ పద్ధతిలో అది పలు దేశాలతో కొత్తగా ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.

కాని అటువంటి ఒప్పందాల వలన మూడవ ప్రపంచ దేశాలు వినాశకర పర్యవసానాలను చవిచూడవలసి వస్తుంది. ఇండియా వరకు చూసుకుంటే మన దేశం గనుక అమెరికన్ డెయిరీ ఉత్పత్తులు, బాదం పప్పు, పిస్తా, కొన్ని రకాల ఫలాలు వంటివి జీరో సుంకంతో దిగుమతి చేసుకోడానికి అంగీకరిస్తే అప్పుడు అమెరికా మన దేశం నుంచి దుస్తులు, వజ్రాలు, ఆభరణాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి సరుకుల దిగుమతుల మీద సుంకాలను తగ్గించవచ్చు. అప్పుడు భారతీయ రైతాంగం అమెరికా నుండి వచ్చిపడే వ్యవసాయ ఉత్పత్తుల పోటీకి తట్టుకోలేక కుదేలౌతారు. అమెరికన్ రైతాంగం మన రైతులకన్నా ఎందులోనూ గొప్పగా పొడిచేసిందేమీ లేదు కాని వాళ్ళకి అమెరికన్ ప్రభుత్వం భారీగా సబ్సిడీలు ఇస్తుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ తక్కిన దేశాలు సబ్సిడీలు ఇవ్వడానికి అభ్యంతరం చెప్పింది కాని అమెరికా ఇచ్చే సబ్సిడీలను మాత్రం ఆమోదించింది. ఇప్పుడు నయా ఉదారవాద విధానాలు మన దేశాన్ని ఒక మూలకు నెట్టాయి. ఫార్మా, ఆభరణాల తయారీ, వజ్రాల తయారీ వంటి రంగా ప్రయోజనాలనైనా బలి చేయాలి. ఏది జరిగినా మన దేశానికి నష్టమే. అందుచేత అసలు ఈ నయా ఉదారవాద చట్రం నుండి మొత్తంగానే మన దేశాన్ని బైటకు తెచ్చుకుని ఇప్పుడున్న చిక్కు పరిస్థితుల నుండి విముక్తి చేయాలి. అదే మార్గం.

# కిరితారా రిసార్ట్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం



### జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి,తెలంగాణ దిశ :** కిరితారా రిసార్ట్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తా మనిజిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మెస్సర్స్ కిరితార రిసార్ట్స్‌చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్య నారాయణ,ఆర్కిటెక్ జి.గంగరాజు,టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్‌లతోజిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా టూరిజం రీజనల్ డైరెక్టర్ మెస్సర్స్ కిరితార రిసార్ట్స్‌ను తిరుపతి జిల్లాలో ఏర్పేడు సమీపంలో ఐఐటీకి అతి చేరువలో 80కోట్ల రూపాయల వ్యయంతో సుమారు 500 మంది కి ఉపాధి కల్పించేలా ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈనెల ఒకటవ తేదీన గండికోట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించి అవగాహన ఒప్పందా న్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) మరియు మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,మేనేజింగ్ డైరెక్టర్ మధ్య కుదిరిందన్నారు. ఆ రిసార్ట్ నందు ఆసియాలోనే అతి పెద్దదైన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేస్తున్నారని అలాగే లగ్జరీ సూట్స్,హిల్ వ్యూ విల్లాలు, క్లబ్ హౌస్ ఇండోర్ మరియు అవుట్డోర్ గేమ్స్ లు ఆడుకునేలా రిసార్ట్స్ ను రూపొందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ ,తిరుపతి జిల్లాలో అన్ని వసతుల తో, పర్యావరణ హితంతో కూడిన రిసార్ట్స్ ను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆ సంస్థ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ రిసార్ట్ ను త్వరితగతంగా నిర్మించి జిల్లాలోని ప్రజలతోపాటు తిరుపతికి విచ్చేయు పర్యాటకులకు సైతం అందుబాటులో తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. ఈ సందర్భంగా మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం జనార్దన్ రెడ్డి, డైరెక్టర్లు కె. సుబ్బరాయుడు, ఈ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా విత్తే వరి సాగు - యాజమాన్య పద్ధతులపై అవగాహన

**భద్రాద్రి,తెలంగాణ దిశ:** ఉప్పాక గ్రామ పంచాయతీ కార్యాలయం లో రైతులతో నేరుగా విత్తే వరి సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో కెవికె ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీ భరత్ మాట్లాడుతూ ఉప్పాక గ్రామంలో సుమారు 300 ఎకరాల్లో నేరుగా విత్తే వరి సాగు జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రైతులను అభినందిస్తూ, ఈ పద్ధతి ద్వారా రైతులకు అనేక లాభాలు కలుగుతాయని వివరించారు. నాటు వేయడం కంటే నేరుగా విత్తడం వల్ల కూలీ ఖర్చు తగ్గుతుందని, ఎకరానికి సుమారుగా ?5000 వరకు పెట్టుబడి ఆదా అవుతుందన్నారు. కలుపు నివారణను జాగ్రత్తగా చేపడితే పెట్టుబడి భారం తగ్గుతుందని,అలాగే ఈ విధానంలో నీటి అవసరం కూడా తక్కువగా ఉంటుందని,వరి పంటలో అజోల్లా జల్లుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు కూడా రైతులకు వివరించారు. అజోల్లా



నత్రజని(నైట్రోజన్) ని నేరుగా పంటకు అందించడం వల్ల యూరియా వినియోగాన్ని తగ్గించుకోవచ్చు అని కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.తాతారావు పినపాక ఎంఏఓ వెంకటేశ్వర్లు హార్టికల్చర్ అధికారి శివ, ఎక్స్టెన్షన్ శాఖ నుండి హరిశ్చంద్ర ఏఈఓలు కె. రమేష్, ఎస్. నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపొర్లుతున్నా యి. దీంతో ప్రాజెక్టులకు వరదపోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్దపర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడ టానికి పర్యాట కులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జున సా గర్,శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టుల కు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులు గా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుం దని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువ కు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలు గా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించా రు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎలో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరునిల్వ ఉంది.గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# జంతు సంబంధ పాలను తాగలేరా..?



## అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!

పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు కూడా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు కూడా ఉన్నాయి.

**బాదంపాలు..:** వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**సోయాబీన్స్ పాలు..:** సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని కూడా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో కూడా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి కూడా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

**ఓట్స్ పాలు..:** గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు



ఇప్పటి తరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి.

స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది.

ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి.

చెడు తిళ్లు: కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ, సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే.


చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.

పరిష్కారాలివి: పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే 20 20 20 నియమాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి. పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

క్యారెట్లు, పాలకూర, టమాటా, చిలగడదుంప, బాదం, వాల్‌నట్స్ మొదలైన వాటితో కూడిన పోషకాహారం పిల్లలకు తినిపించాలి. కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంలో తిప్పుతూ ఉండమనాలి. చేతులతో కళ్లను సున్నితంగా మసాజ్ చేయాలి. పిల్లలకు రోజుకు 8 నుంచి 10 గంటల నిద్ర తప్పనిసరి. గాఢమైన నిద్రతో కళ్ల అలసట తగ్గుతుంది. చూపు చక్కగా ఉంటుంది.

# ఉల్లికాడలతో సూప్ తయారు చేసి తాగితే..

## ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయంటే.. ఆశ్చర్యపోతారు..!



ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు కూరల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది.

బీపీ నియంత్రణలో..: ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది. కాబట్టి తరచూ వీటిని తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి ఉల్లికాడలు ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటి జ్యూస్‌ను సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి..: దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో తయారు చేసే సూప్‌ను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఆయా సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. ఉల్లికాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను కూడా శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఉల్లికాడల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో రోగాల నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఉల్లికాడలను తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాదని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

క్యాన్సర్ రానీయవు..: ఉల్లికాడల్లో పెక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఉల్లికాడల్లో క్వర్సెటిన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే అధికంగా బరువు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా ఉల్లికాడలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# అతి చల్లని నీరు అనారోగ్యదాయకం..!



ఎండల్లో చాలామంది చల్లని నీరు తాగడానికే ఇష్టపడతారు. అయితే ఈ రోజుల్లో అందరూ అతి చల్లటి నీటి కోసం ఫ్రిజ్‌లో భద్రపర్చిన నీళ్లనే ఎక్కువగా ఎంచుకుంటారు. ఇది బాగా చల్లగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని చాలా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

మలబద్ధకం : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల మలబద్ధక సమస్య వస్తుంది. ఎండ నుండి నీడకు వచ్చిన వెంటనే ఈ నీరు తాగినప్పుడు పేగులు కుంచించుకుపోతాయి. పొత్తికడుపు నొప్పి ఏర్పడుతుంది. తద్వారా మలబద్ధకం, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు.

గుండె వేగంపై ప్రభావం : వేసవి కాలంలో ఫ్రిజ్ నీటిని ఎక్కువగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. ఇది గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా చెడు ప్రభావం పడుతుంది.

తలనొప్పి రావొచ్చు : ఫ్రిజ్ నీరు ఎక్కువసార్లు తాగడం వల్ల బ్రెయిన్ ఫ్రీజ్ సమస్య కూడా వస్తుంది. ఈ నీరు నరాల్లోకి చేరిన వెంటనే మెదడుకు సందేశాలు పంపుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది తలనొప్పి సమస్యను కలిగిస్తుంది.

శక్తి తగ్గుతుంది : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల జీవక్రియ వ్యవస్థ మం దగించి, కొవ్వునుసరిగ్గా విడుదలచేయలేరు. కొన్నిసార్లుఇది బలహీ నత, అలసటను కూడా కలిగిస్తుంది. కాబట్టి ఫ్రిజ్‌లో చల్లబడిన నీటి కంటే మట్టి కుండల్లో చల్లబడిన నీటిని తాగడం మంచిది.


# బాల్యంలోనే.. ఆర్థిక అక్షరాస్యత

నేటితరం తల్లిదండ్రులు.. పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచుతున్నారు. ముఖ్యంగా.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వాళ్లే ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. అయితే, ఇలా పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచడం ఏమాత్రం మంచిదికాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పిల్లలకు బాల్యంనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. లేకుంటే.. భవిష్యత్తులో దుబారాకు మారుపేరుగా నిలుస్తారని హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు అడిగినంత కాకుండా.. తక్కువ పాకెట్ మనీ ఇవ్వండి. ఎక్కువ కావాలంటే.. ఇంటిపనులు చేసి సంపాదించుకోవాలని చెప్పండి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటారు. డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకుంటారు. వారికి పని విలువ, డబ్బు విలువ తెలియడంతోపాటు, క్రమశిక్షణ కూడా అలవడుతుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనం నుంచే పనులు చేయడం నేర్పించాలి. డబ్బు సంపాదించడం ఎంత కష్టమో వాళ్లకు అర్థమయ్యేలా చూడాలి.

పిల్లలకు మామూలు కిడ్డీ బ్యాంకులకు బదులుగా.. గ్లాసుతో తయారైన కిడ్డీ బ్యాంకులను ఇవ్వండి. అందులో జమచేసే డబ్బులు రోజురోజుకూ పెరుగుతూ వారికి కనిపిస్తుంటే.. వారిలోనూ డబ్బులు ఇంకాఇంకా పొదుపు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది.

మీ నెలవారీ ఖర్చులు, ఇంటి బడ్జెట్ గురించి పిల్లలకు చెప్పండి.




మీ సంపాదన, ఖర్చులు, పొదుపు.. ఇలా అన్ని విషయాలను వారితో పంచుకోండి. దీనివల్ల మీ ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చు చేయడం అలవాటుగా మార్చుకుంటారు.

డబ్బులను ఖర్చు పెట్టేముందు..

ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా పిల్లలకు మార్గనిర్దేశం చేయండి. ఏదైనా వస్తువును కొనుగోలు చేసేముందు.. నిజంగా ఆ వస్తువు అవసరమా? లేదా అనేది నిర్ధారించుకోవాలని చెప్పండి. ఈ అలవాటు.. దుబారాను తగ్గిస్తుంది.

అన్నిటికన్నా ముందు.. మీరు మారండి. దుబారా ఖర్చులను తగ్గించుకోండి. ముఖ్యంగా పిల్లలతో కలిసి బయటికి వెళ్లినప్పుడు డబ్బులను ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టకుండా.. పొదుపు పాటించండి. అప్పుడే పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తారు.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?



## అయితే ఈ ఆహారాలను తినండి..!

ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు,వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సరైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు. వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాల ను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పునురాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతా యి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.

నారింజ పండ్లు..: బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.

చిలగడదుంపలు..: వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను కూడా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి.

కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను కూడా కచ్చితంగా తింటుం డాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి. రోజూ వ్యాయామం చేసేవారు తరచూ చేపలను తింటే ప్రోటీన్లను పొందవ చ్చు. ఇవి కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. కండరాల నొప్పులను తగ్గిస్తాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి. కనుక వ్యాయా మాలు చేసేవారు కచ్చితంగా ఈ ఆహారాలను తింటుండాలి. దీంతో నీరసం, అలసట రావు. నొప్పులు ఉండకుండా జాగ్రత్త పడవచ్చు.

# సినిమా..

## పవన్ ఇకపై సినిమాలు చేయడా..?



వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తన భవిష్యత్తు ప్రణాళికలు స్పష్టం చేశారు. “భవిష్యత్తులో రాజకీయాలా, సినిమాలా?” అనే ప్రశ్నకు, పవన్ కళ్యాణ్ స్పష్టంగా.. “రాజకీయాలకే నాతొలి ప్రాధాన్యత అని చెప్పుకొచ్చారు. దాతర్వాత సినిమాలు అని అన్నారు. నాకు వచ్చింది సినిమాల్లో నటించడమే. నాకఅన్నం పెట్టింది, బతుకుదెరువు ఇచ్చింది కూడా సినిమాలే అని పవన్ అన్నారు. రాజకీయాల్లో బిజీగా ఉండడం వల్ల ఇప్పటికే మూడు సినిమాలు ఆగిపోయాయి.నావల్ల నిర్మాతలు నష్టపోకూడదన్న ఉద్దేశంతోడేట్స్ అడ్జస్ట్ చేసుకుని షూటింగుల్లో పాల్గొంటున్నా. ‘హరిహర వీరమల్లు’ సినిమాకు అయితే ఐదేళ్లుగా నిర్మాణం సాగుతోంది. సినిమాకోసం నిర్మాత ఏఎం రత్నం చాలా త్యాగాలు చేశారు. ఆయన్ను ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రమోషన్లలభాగమవుతున్నా. సినిమా హిట్ అవుతుందా లేదా అన్నది తర్వాతి విషయం. కానీ మొదట అది రిలీజ్ అవ్వాలి. ఈ సినిమా విజయవంతమవుతుందన్న నమ్మకం నాకుంది అన్నారు.

సినిమాలపై ప్రేమ ఉన్నప్పటికీ, ఇకపై నటనకు అంత సమయం కేటాయించలేనని పవన్ చెప్పారు.“ఓవైపు డిప్యూటీ సీఎం పదవిలో బాధ్యతలు, మరోవైపు జనసేన పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యం. సినిమాల్లో నటించాలంటే కనీసం రెండు,మూడేళ్లు పడుతుంది.ప్రస్తుతం నటుడిగా కాకపోయినా, నిర్మాతగా సినిమాల్లో కొనసాగాలని అనుకుంటున్నా. సినిమాలు నాఇంధనం. నిర్మాతగా మారితే, ఇండస్ట్రీతో టచ్‌లో ఉడగలుగుతాను. డబ్బులూ వస్తాయి. నాకు వేరేవ్యాపారాలేమీ లేవు కాట్టి,సినిమాలే దిక్కు అని వివరించారు. ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి, పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్లడం నా టార్గెట్. హరిహర వీరమల్లు సినిమాలో నేను కోహినూర్ వజ్రం కోసం పోరాడే యోధుడిగా కనిపిస్తా. ఇది ఔరంగజేబు హింసా పాలనపై ఆధారపడిన కథ” అని వివరించారు. అయితే పవన్ తాజా వ్యాఖ్యలు ఆయన అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, గతంలో కూడా ఇటువంటి ప్రకటనల తర్వాత సినిమాల్లోకి తిరిగొచ్చిన సందర్భాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చూడాలి మరి రానున్న రోజులలో పవన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..!

## రాంచరణ్ నయా ప్లాన్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది.

రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## కొత్తగా తల్లి అయిన వారికి తక్కువ పని గంటలుండాలి : విద్యాబాలన్



సినీ పరిశ్రమలో పని గంటలపై జరుగుతున్న చర్చ ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి విద్యాబాలన్ ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా.. ఇటీవల నటి దీపికా పదుకొనే, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాల మధ్య ‘స్పిరిట్’ సినిమా విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, విద్యాబాలన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా ‘ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా’కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబాలన్ మాట్లాడుతూ.. పరిశ్రమలో కొత్తగా తల్లి అయిన హీరోయిన్‌లకు లేదా ఇతర రంగాలలో చేసే ఆడవారికి సౌకర్యవంతమైన, తక్కువ పని గంటలు ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది.దీనివలన తల్లి బిడ్డతో గడపడంతో పాటు తనను తాను మేనేజ్ చేసుకుంటుందని విద్యా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల పరిశ్రమలో తక్కువ పనిగంటలు.అనుకూలమైన వర్కింగ్ అవర్స్ కావాలని కోరుతున్నారు. ఇది కూడా సరైనదే అని అనుకుంటున్నాను. అయితే ఎవిషయంలో నేను చేసే సినిమాలకు, ఎనిమిది గంటలు మాత్రమే షూట్ చేయలేము.

## పవన్ సినిమాలో రాశీ ఖన్నా..



టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబోతుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరో వైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేనివై. రవి శంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!




షరతుల చిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై ‘స్పిరిట్’ అవకాశాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభా మకు.‘కల్కి 2898ఏడీ’లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.

రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ‘నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.’ అంటూ పేర్కొన్నది.

దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే ‘మహేష్’ అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. ‘మార్పు మంచిదే’ అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది...!



జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వా టిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడాతెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. ‘హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నా ను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొం టున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను. నేను నా శక్తిని పునరుద్ధరించుకోవాలి. నన్ను నేను మెరుగుపరుచుకోవాలి. నాకు ఏది కావాలి.. ఎలాంటివి కావాలని నా ఆత్మా పరిశీలన చేసుకోవద్దని సమయం పడుతుంది. అందరూ నేను బలంగా ఉన్నానని అనుకుంటారు. కానీ, నేను కూడా చాలా కృంగిపోయాను. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి. నేను ఉన్నా లేకున్నా మీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తు న్నాను’ అంటూ రాసుకొచ్చింది. అంతేకాకుండా ఏదీశాశ్వతం కాదు. ఈ కాలం గడిచిపోతుంది’ అంటూ చెప్పుకొచ్చింది. రష్మీ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే డీటాక్స్ కోసం ఈ నిర్ణయం తీసుకుందా.. ? లేక వేరే ఏదైనా కారణమా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ పోస్ట్ చూసిన అభిమానులు ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నావ్ రష్మీ.. అన్ని సెట్ అవుతాయి. జాగ్ర త్తగా ఉండు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొందరేమో జబర్దస్త్ నుంచి రష్మీ బయటకు వచ్చేసిందని, కొత్త ప్రాజెక్ట్ ఓకే చేయడంతో దానికోసం ప్రిపేర్ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఏది నిజమో అనేది తెలియాల్సి ఉంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215